విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 30 డిసెంబర్ 2024 పేజీలు :3 వెల : 5.00

మీ పాలన వైఫల్యానికి ఇదే నిదర్శనం

సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు ట్వీట్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గురుకులాల దీనస్థితి చూస్తే, బాసర సరస్వతి తల్లి మనసు తల్లడిల్లుతుందని హరీష్ రావు అన్నారు.నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ కేజీబీవీ పాఠశాలలో "ఈ బువ్వ మేము తినలేము, మమ్మల్ని తీసుకెళ్లండి" అని విద్యార్థులు తల్లిదండ్రులను వేడుకుంటున్నారని అన్నారు. అనంతపేట్ కేజీబీవీ పాఠశాలలో విషాహారం తిని పదిమంది విద్యార్థులు ఆసుపత్రి పాలైన దుస్థితి నెలకొందని తెలిపారు. విషాహారం తిని వాంకిడి గురుకుల విద్యార్థిని మరణించిన ఘటన మరువకముందే ఇలాంటివి పునరావృతం కావడం సిగ్గుచేటు అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.ఒకప్పుడు గురుకులాల్లో సీట్ల కోసం క్యూ కట్టేవారని.. ఇప్పుడేమో అదే గురుకులాల నుంచి ఇంటి బాట పట్టేందుకు విద్యార్థులు క్యూ కడుతున్నారని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఊదరగొట్టిన మార్పు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.ఈ బువ్వ మాకొద్దు, ఇక్కడ మేము ఉండలేము అని విద్యార్థులు వేడుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో చదువు సంగతి దేవుడెరుగు, పిల్లలు ప్రాణాలతో బతికుంటే చాలని తల్లిదండ్రులు అనుకుంటున్నారు. కన్నబిడ్డల ఆవేదన చూడలేని తల్లిదండ్రులు గురుకులాలకు వచ్చి బిడ్డలను తోలుకపోతున్నారు. ఏడాదిలో మీ పాలన వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనం ఇంకా ఏముంటుంది అని సీఎం రేవంత్ రెడ్డిని ఎక్స్ ద్వారా నిలదీస్తూ హరీష్ రావు ఈ పోస్టు పెట్టారు.విద్యాశాఖను మీ దగ్గరే ఉంచుకుని కూడా మీరు భావి భారత పౌరుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆరోపించారు. మీ చేతగాని పాలన గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని హరీష్ రావు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి, విద్యార్థుల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలని హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ యాన్యువల్ క్రైమ్ రిపోర్ట్ రిలీజ్

క్రైం నేరాలు భారీగా పెరిగాయి

Crime
Meth lab bus

తెలంగాణ యాన్యువల్ క్రైమ్ రిపోర్ట్ రిలీజ్
ఈ ఏడాది మొత్తం ఎన్ని కేసులు నమోదయ్యాయంటే..?

తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 9.87 శాతం కేసులు పెరిగాయని డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఇయర్ ఎండింగ్ సందర్భంగా ఆదివారం (డిసెంబర్ 29) తెలంగాణ యాన్యువల్ క్రైమ్ రిపోర్ట్ నివేదికను ఆయను విడుదల చేశారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,34,158 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. మైనర్ ఘటనలు మినహా రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయని స్పష్టం చేశారు. జీరో డ్రగ్స్ స్టేట్‌గా తెలంగాణను నిలపాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 85 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామని..రాష్ట్రవ్యాప్తంగా 1942 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. 142.95 కోట్ల విలువ చేసే 20 టన్నుల డ్రగ్స్ సీజ్ చేశామని చెప్పారు. 48 డ్రగ్ కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని వెల్లడించారు.తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ క్రైం నేరాలు భారీగా పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది మొత్తంగా 25,184 సైబర్ క్రైం కేసులు నమోదు కాగా.2023తో పోలిస్తే 43.33 శాతం మేర సైబర్ క్రైం నేరాలు పెరిగాయన్నారు. దేశంలోనే తొలిసారి రూ. 2.42 కోట్ల నగదు సైబర్ నేరగాళ్ల నుంచి విడిపించామని చెప్పారు. 2024లో 547 మంది ఎస్ఐలు, 12,338 మంది కానిస్టేబుళ్ల నియామకం చేపట్టామన్నారు.

ఆమ్ స్టర్ డ్యామ్ లో మరో విమాన ప్రమాదం

Dutch Airlines
KLM

అసలేం జరుగుతోంది..?
ఆమ్‌స్టర్‌డ్యామ్‌లో మరో విమాన ప్రమాదం

దక్షిణ కొరియాలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 179 మంది మృతి చెందిన ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతుండగానే.. నార్వేలో మరో విమాన ప్రమాదం జరిగింది. సాంకేతిక లోపంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయిన విమానం అదుపు తప్పి రన్ వే పక్కకు దూసుకుపోయింది.అధికారుల వివరాల ప్రకారం.. 2024, డిసెంబర్ 29న కేఎల్ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్?కు చెందిన బోయింగ్ విమానం ఓస్లో విమానాశ్రయం నుండి ఆమ్‌స్టర్‌డ్యామ్‌కు బయలుదేరింది.టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఫ్లైట్ హైడ్రాలిక్ సిస్టమ్?లో సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్లు ఓస్లోకు దక్షిణాన 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న శాన్‌డెఫ్‌జోర్డ్ ఎయిర్ పోర్టుకు విమానాన్ని మళ్లించారు. ఈ క్రమంలోనే శాన్‌డెఫ్‌జోర్డ్ ఎయిర్ పోర్టులో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అవుతుండగా అదుపు తప్పి రన్‌వే నుండి పక్కకు దూసుకెళ్లింది.రన్ వే పక్కనున్న గడ్డిలోకి వెళ్లి విమానం ఆగిపోయింది. ఈ ఘటన సమయంలో విమానంలో 182 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, ఎయిర్ లైన్స్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ వారంలో కజకిస్థాన్?లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రయాణికులతో వెళ్తున్న విమానం కుప్పకూలిపోవడంతో దాదాపు 40 మంది మరణించారు. ఈ ఘటన మరువకముందే ఆదివారం దక్షిణ కొరియాలో మరో విమానం ప్రమాదం జరిగి 179 మంది మృతి చెందారు. ఈ రెండు ఘటనలు ఇలా ఉండగానే.. తాజాగా నార్వేలో మరో ఫ్లైట్ యాక్సిడెంట్ చోటు చేసుకోవడంతో విమానాల్లో ప్రయాణించాలంటే జంకుతున్నారు ప్రజలు.

స్వామి నామస్మరణతో మార్మోగిన అయ్యప్ప ఆలయం

వైభవంగా మహా పడిపూజ

శంకరపట్నం:డిసెంబర్ 29(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)

శంకరపట్నం మండలం వంకాయ గూడెంలోని హరిహర పుత్ర అయ్యప్ప ఆలయం స్వామివారి నామస్మరణతో మార్మోగింది. ఆదివారం నారికేల స్వామి పావురాల రమేష్ సరిత దంపతులు మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు.శబరిమల సన్నిధాన రీతిలో ఆలయ పూజారి సుమన్ వేద మంత్రోచ్చారణలతో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం, వివిధ పూలు,ఫలాలు, సుగంధ ద్రవ్యాలతో కనుల విందుగా ఇత్యాది పూజలు చేశారు.మహా పడిపూజ మహెూత్సవంలో అయ్యప్ప స్వామి పంచామృతాభిషేకం నేత్ర పర్వంగా సాగింది. పడిపూజ మహెూత్సవంలో భజన బృందం భక్తి గీతాలను ఆలపించగా స్వామివారి దీక్షాపరులు,భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. మాలాదారులు తన్మయత్వం చెంది ఆడిన పైట తుళ్ళి నృత్యం కనువిందు చేసింది. ముఖ్యఘట్టం పదునెట్టాంబడి వెలిగించగా స్వాముల శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం ప్రాంగణమంతా స్వామివారి నామస్మరణతో మారుమోగింది.అనంతరం స్వామివారికి ఉయ్యాల పాటతో పవళింపు సేవను భక్తులు కనులవిందుగా తిలకించారు.అంగరంగ వైభవంగా సాగిన హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆద్యంతం భక్తిపారవశ్యంతో మునిగిపోయారు.అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులు,ఆహ్వానితులకు స్వామివారి తీర్థ ప్రసాదాల వితరణ వివిధ ఫల పదార్థాలతో అన్నదానం చేశారు. గురుస్వాములు చింతం సత్యనారాయణ, సురేష్,సుధాకర్,డబ్బా శ్రీను, మాతంగి శ్రీనివాస్,తిరుమల్ రెడ్డి, కుమారస్వామి స్వాములు,మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హుజూరాబాద్ ఏఎంసి డైరెక్టర్ తనుకు ప్రభాకర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,తణుకు ఓంకారం, సత్యనారాయణ,గాజుల శ్రీనివాస్,దివ్య శ్రీను,కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొని మహిమాన్వితుడు శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

బీ కలెక్టర్ పమేలాసత్పతి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో
ప్రసవాల సంఖ్య పెంచాలి

సిటీలోని మాతా శిశు కేంద్రాన్ని కలెక్టర్ పమేలాసత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..హాస్పిటల్‌కు వచ్చే తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. సమయపాలన పాటిస్తూ, గర్భిణీలు, బాలింతల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ, గైనిక్ వార్డు, ఏఎన్ సీ–2, స్కానింగ్ రూమ్, టిఫా స్కానింగ్ రూమ్, ల్యాబ్, లేబర్ రూమ్, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, మెటర్నటీ వార్డ్స్, ఎస్ఎన్ సీయూ బ్లాక్ ను సందర్శించి, ఆయా విభాగాల రిజిస్టర్లను తనిఖీ చేశారు.మెటర్నటీ వార్డులోని బాలింతలతో మాట్లాడి, వైద్యంలో ఇబ్బందులుంటే తనకు తెలియచేయాలని సూచించారు. ఇంక్యుబేటర్ చిన్నారులను పరిశీలించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, హైరిస్క్ గర్భిణులను జాయిన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి ఆర్ఎంఓ డాక్టర్ నవీన, డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, డా.నరేందర్ పాల్గొన్నారు.

జనభాకు తగినంతగా రాజకీయ అవకాశాల కల్పన బీ ఎస్ పీ లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి)

చర్ల డిసెంబర్ 29 న్యూస్.జనాభాకు తగిన విధంగా రాజకీయ అవకాశాలను బహుజన్ సమాజ్ పార్టీ అందిస్తుందని భద్రాచలం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి,చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చెసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బీ ఎస్ పీ పార్టీలో చేరిన కొండా కౌషిక్ ను నియమించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామల ప్రవీణ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మతమైనారిటీ ఆదిపత్య వర్గాలలోని పేదలకు జనాభా ప్రాతిపదికన విధ్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు బహుజన్ సామజ్ పార్టీ ఏర్పాటు అయిందని, బహుజనులు ఈ విషయాన్ని గ్రహించి బహుజన రాజ్యాధికార ఉద్యమంలో బిఎస్పీ తో కలిసి నడవాలని పిలుపు నిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శిగా మండల అధ్యక్షుడు చల్లగుండ్ల సతీష్ చౌదరి చేతుల మీదుగా నియమించబడ్డ కొండా కౌషిక్ మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన భాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి, బహుజన రాజ్యాధికార సాకారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు..

శాయంపేట మనవార్త (డిసెంబర్ 29) శాయంపేట మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పరమేశ్వర్ ను పత్తిపాక మాజీ ఏడవ వార్డు మెంబర్ గజ్జి ఐలయ్య శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని అన్నారు.ఈ కార్యక్రమంలో పెండేల కిరణ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ

సైదాపూర్:- డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)

సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రుద్రారపు రాధమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం మాదిగ ఇంటలెచ్చువల్ ఫోరం (ఎంఐఎఫ్) నాయకులు పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, ఎంఐఎఫ్ హుజురాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, కోశాధికారి మట్టెల ప్రకాష్, ఉపాధ్యక్షులు బొడిగె మల్లయ్య, ఎంఐఎఫ్ నాయకులు వెల్పుల ప్రభాకర్, మొలుగూరి కొమురయ్య, మోరే సతీష్ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట పట్టన కేంద్రం లొ 2,94,500/- 9,సీఎం ఎఫ్ ఆర్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట డిసెంబర్ 29 మన వార్త ప్రతినిధి

పట్టన కేంద్రం లొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో సియం సహాయం నిధుల నుండి స్వగ్రామస్తులైన 9 మంది నిరుపేదలకు మొత్తం 2,94,500/- రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, ఇ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గతంలో ఎ ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకొలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సారాధ్యము లొ మంత్రులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ శాశన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్లా నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో , ఇప్పటి వరకు గంభీరావుపేట పట్టన కేంద్రంలోని నిరుపేదలకు దాదాపు 50 లక్షల రూపాయలకు పైగా రూపం,సీఎం ఎఫ్ ఆర్ లో నిరుపేదలను ఆర్థికంగా ఆదుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని హమీద్ సంతోషాన్ని వ్యక్త పరిచారు,సందర్భంగా లబ్ధిదారులు మరియు పార్టీ శ్రేణులు,నిరుపేదలకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇ కారిక్రమంలొ హమీద్ తో పాటు పార్టీ సోషల్ మీడియా (గౌరి) శంకర్, ఎడబోయిన ప్రభాకర్, అక్క పెల్లి బాలయ్య జంగం రాజులు గుడికాడి బాలయ్య దేశెట్టి రాజశేఖర్ యండి యదుల్లా గుడికాడి కుమార్, పెద్దవేణి మల్లయ్య బంగ్లా రాజాగౌడ్,లక్కం నాంపల్లి ఎగదండి మహేష్ వినోద్, బంటు ప్రసాద్ చంద్రం యాదవ్ మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

గజ్వేల్ డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోనీ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గొడుగు శివకుమార్ మృతి చెందగా స్నేహితుని కుటుంబానికి అండగా పదవ తరగతి చదువుకున్న తోటి చిన్ననాటి మిత్రులు, మిత్రుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా ఒకటై శివకుమార్ కుటుంబానికి 18 వేల రూపాయలు అందజేశారు. వారి కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శింగరమైననాగరాజు, గొడుగు స్వామి కానిస్టేబుల్, గౌటి మహేష్, గణపురంస్వామి, శివలింగుబాలరాజ్, సిరిమిళ్ల కృష్ణ, దువ్వాల నాగరాజు, వేముల అనిల్, గూడూరి ప్రవీణ్, మహమ్మద్ అజారుద్దీన్, బండ్ల యాదగిరి, మాడుగురి రాజు, కుంటి రమేష్, గంభీరావుపేట్ సంజీవ్, డాకూరి రాజు, తాటి కనకయ్య, ముంగిసపల్లి శ్రీకాంత్, మహమ్మద్ షాదుల్ తదితరులు పాల్గొన్నారు

బినబోయిన వరి ఓణి అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారికి అక్షంతలు వేసి

ఆశీర్వదించిన పినపాక ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు గారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వన్ ఇంక్లేన్ సెంటర్ విటల్ రావు నగర్ కి చెందిన మణుగూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అయితన బోయిన సతీష్ గారి మేనకోడలు బినబోయిన సాంబశివరావు, వాణినాగమణి గార్ల కుమార్తె మేఘ చంద్రిక గారి ఓని అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నాగుబాయ్ అనే మహిళ మృతికి గజ్వేల్

- ప్రజ్ఞాపూర్ మున్సిపల్...

-పాలక వర్గ నిర్లక్ష్యమే కారణం దేవులపల్లి మనోహర్ యాదవ్..

గజ్వేల్ డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)

గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో అభివృద్ధి పేరుతో ఏడు సంవత్సరాల కింద ఇందిరాపార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణ చేపట్టిన ఇప్పటివరకు పూర్తిగా కాకపోవడం శోచనీయం అధికారులు ఇండ్లను కూలగొట్టి అలాగే వదిలిపెట్టారు ఇల్లు సగం కోల్పోయిన వారు అందులోనే కాలం గడుపుతున్నారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ రోడ్డు ముందుకు సాగలేకపోయింది విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి ఇప్పటివరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకపోవడం వల్లనే బాధితురాలు నాగు భాయ్ అనే మహిళ చలికి వర్షానికి ఓ నిండు ప్రాణం బలయింది గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం బాధ్యత వహించాలి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాని వెంటనే డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని బిజెపి తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ అసంపూర్తి పనులపై గతంలో బిజెపి ఆధ్వర్యంలో పలుమార్లు నిరసనలు వ్యక్తం చేశాం గత ప్రభుత్వానికి ఈ పాలకవర్గానికి చీమకుట్టినట్టు కూడా కాలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా మొద్దు నిద్ర వహించక గజ్వేల్ అసంపూర్తి పనులపై దృష్టి సారించి త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు చేప్యాల వెంకట్ రెడ్డి, మద్దురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్, కిష్టా గౌడ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బొగత జలపాతం వద్ద కానరాని అభివృద్ధి



-పని చేయని బోరు, మూతపడ్డ రెస్టారెంట్..

-బోరు పని చేయకపోవడంతో పర్యాటకులు తాగునీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి...

-వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ పర్యాటకులు విజ్ఞప్తి..

వాజేడు డిసెంబర్ 29 మనవార్త

వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ప్రకృతి సోయగాల నడుమ కొలువైన బొగత జలపాతం పర్యాటకులను ఆకర్షిస్తుంది. తెలంగాణ నయాగరా జలపాతంగా పెరుగంచిన జలపాతం పరిసరాలు నేడు గత స్మృతులను కలహీనంగా మారుతున్నాయి.జలపాతం వద్దకు వచ్చే పర్యాటకుల కోసం భోజనానికి ఇబ్బందులు పడకుండా జిల్లా అధికారుల అదేశాల మేరకు రెస్టారెంట్ ను నిర్మించి ప్రారంభించారు.రెస్టారెంట్ నడుస్తున్నప్పుడు భోజనానికి పర్యాటకులు ఇబ్బందులు పడలేదు.గత సంవత్సరం రెస్టారెంట్ ను మూసివేశారు. పర్యాటకులు ఇబ్బందులు తెలుసుకున్న శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్క పునప్రారంభించారు.కొన్ని రోజులకు రెస్టారెంట్ ను మూసివేశారు. పర్యాటకుల ఆకలి బాధను తిర్చేటోలు లేరు.అలాగే జలపాతం దగ్గర క్యాంటిన్ ఏర్పాటు కొరకు బవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిసిపోయాయి.ఆగిపోయిన నిర్మాణంను పట్టించుకునే వారే కరువయ్యారు.తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరు ప్రస్తుతం పని చేయకపోవడంతో పర్యాటకులు తాగు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారు. బోరు దగ్గర పిచ్చిమొక్కలతో మారింది.తాగునీటి కోసం పర్యాటకులు దుకాణలలో కొనుగోలు చేసి జలపాతంనకు వస్తుండటంతో పర్యాటకులపై అదనపు భారం పడుతుంది. ప్రధాన గేటు నుండి జలపాతం వరకు రహదారి వెంట సోలార్ లైట్లును గతంలో ఏర్పాటు చేశారు.చాల లైట్లకు విద్యుత్ వైర్ కనెక్షన్ తొలగించారు.సాయంత్రం సమయంలో విద్యుత్ కాంతులతో కళకళలాడాల్సిన బొగత ప్రాంతం చిమ్మ చీకటిలో నిర్మనుష్య ప్రాంతంగా ఉంటుంది.పర్యాటకులు లోపలకు ప్రవేశించిన తర్వాత జలపాతం వద్దకు తీసుకెళ్లాడానికి ఏర్పాటు చేసిన ఆటోలు ప్రస్తుతం నడవడం లేదు. అవి మూలకు పడ్డాయి. వాటిని పట్టించుకునే అధికారులే లేనట్టు కనపడుతుంది. ప్రస్తుతం ప్రయాణికులను తీసుకొని పోవుటకు రైడర్ మాత్రమే నడుస్తుంది కానీ పర్యాటకులు వర్షకాలంలో భారీగా వస్తుండటంతో అప్పుడు నడిపారు.ప్రస్తుతం రైడర్ ను పక్కకు పెట్టి నడపకపోవడంతో పర్యాటకు ఎండలో ఇబ్బందులు పడుతూ నడుచుకుంటూ వెళ్తున్నారు.పర్యాటకులు కూర్చొను బెంచీలా దగ్గరా చెత్త చేద్దరంతో దుర్గందాం వాసన వేదసిల్లుతుంది.పిల్లలు ఆదుకునే పార్కులో ఆటవస్తువులు కొన్ని విరిగి పోయాయి.పార్కు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తుంది.జలపాతం వద్ద అభివృద్ధి పనులు,మరమ్మత్తు పనులు చేసి,భోజనం కొరకు రెస్టారెంట్ ను ప్రారంభించాలని,తాగునిటీ కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ, పార్క్ పరిశుభ్రముగా ఉండాలని అధికారులను,అటవీ అధికారులను పర్యాటకులు కోరుతున్నారు.

వైద్య బంధావుడు జంపన్న...

ములుగు డిసెంబర్ 29 మనవార్త

పేదల జీవితాల్లో మార్పులు తీసుకురావడం కోసం అది ఆరోగ్యపరమైన లేదా సమాజ శ్రేయస్సు కోసమైనా నిరంతరం ప్రజల సమస్యలపై జంపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా ఆదివారం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరనికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు 320 మంది హాజరయ్యారు.ఈ శిబిరం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సాగింది.డాక్టర్ ప్రణయ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి శిబిరం కార్యక్రమం డాక్టర్ల బృందం ఉదయం నుంచి వచ్చినటువంటి ప్రతి వ్యక్తికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు.అలాగే 320 మంది వ్యక్తులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం 40 మందికి వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి ఆపరేషన్ నిమిత్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా హైదరాబాదుకు తరలించి చికిత్స అందించనున్నారు. వారితోపాటు మిగిలినటువంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉన్నటువంటి సమస్యను గుర్తించి తగిన మందులను అందించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ కంటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ఈ కంటి వైద్య శిబిరానికి హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ల బృందం ప్రతి ఒక్కరిని పరిశీలించి వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి తగిన విధంగా మందులను అందించారని తెలిపారు.చాలామంది క్యాంపు రాలేకపోయారని త్వరలోనే మరొక మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని భుక్య జంపన్న తెలిపారు.

వైద్యంతో ప్రజల ప్రాణాలకు హానికలిగిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

గంభీరావుపేట డిసెంబర్ 29 మన వార్త ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా.ఎల్లారెడ్డిపేట్ మండలంలో నిర్లక్ష్య వైద్యంతో మహిళ మృతికి కారణం అయిన ఆర్.ఎం.పి అరెస్ట్ ,రిమాండ్ కి తరలింపు.ఆర్.ఎం.పి లు తెలిసి తెలియని వైద్యంతో ప్రజల ప్రాణాలకు హానికలిగిస్తే క్రిమినల్ కేసులు తప్పవు.ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్యం తెలియని ,ఆర్ఎంపి ల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.ఎల్లారెడ్డిపేట మండలం సముద్రలింగపూర్ తుర్కషి కాలానికి చెందిన మహిళ మరణానికి కారణం అయిన ,ఆర్ఎంపి జజ్జరి దేవేందర్ ని అరెస్ట్ చేసి రిమండ్ కి తరలించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.ఎల్లారెడ్డిపేట్ మండలం తుర్క కాసి కాలనీ, సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసింబి, వయసు 30 సంవత్సరాలు అనే మహిళకు 26 12 2024 రోజున జ్వరం రాగా తిమ్మాపూర్ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ అయిన జజ్జరి దేవేందర్ వద్దకు వెళ్లగా ,ఆర్ఎంపి పి దేవేందర్ ఖాసింబిని పరిశీలించి ఇంజక్షన్లు ఇచ్చి మందులు ఇవ్వగా మరునాడు జ్వరం తగ్గకపోయేసరికి మరల దేవేందర్ వద్దకు తీసుకొని వెళ్లగా ఖాసింబికి గ్లూకోజ్ లు పెట్టగా ఖాసీంబి స్పృహ కోల్పోగా బంధువులు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ 28 12 2024 రోజున మరణించినదని డాక్టర్లు తెలిపిగా,ఖాసింబి భర్త అయినమహమ్మద్ అజిమ్ ఆర్.ఎం.పి నిర్లక్ష్యం మేరకు తన భార్య చనిపోయిందని ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేట్జిన్ లో పిర్యాదు చేయగా ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేయాగ,ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేసి ,ఆర్.ఎం.పి దేవేందర్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి.ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్య తెలియని ఆర్ఎంపి ల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రభుత్వ వైద్య సదుపాయాలు, అర్హత కలిగిన వైద్యలను మాత్రమే సంప్రదించాలన్నారు.జిల్లాలో ఉన్న ఆర్.ఎం.పి

రాష్ట్రస్థాయి ఖో ఖో సీఎం కప్ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థులు ఎంపిక

గంభీరావుపేట డిసెంబర్ 29 మన వార్త ప్రతినిధి ,సీఎం కప్ కోకో జిల్లా స్థాయి పోటీలు ఈనెల 21వ తేదీన సిరిసిల్లలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. దీనిలో కొత్తపల్లి బాలికల టీం ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. ఇందులో భాగంగా సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తపెల్లి విద్యార్థులు జీ కీర్తన 10 క్లాస్, జి రమ్యశ్రీ నైన్త్ క్లాస్, బి అనూహ్య నైన్త్ క్లాస్ ఎంపిక కావడం జరిగిందని కొత్తపల్లి పాఠశాల పిడి భాను తెలియజేయడం జరిగింది . ఈనెల 30 నుంచి ఒకటో తారీకు వరకు వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇందులో భాగంగా జడ్.పి. హెచ్.ఎస్ కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామరావు సార్ మరియు ఉపాధ్యాయ బృందం సెలెక్ట్ కాబడిన విద్యార్థులను మరియు పాఠశాల పీడీ భాను గారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు కూడా వీరిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు సార్ మాట్లాడుతూ కొత్తపెల్లి పాఠశాల అన్ని క్రీడలలో ముందుండి రాణిస్తుంది. అదేవిధంగా రాష్ట్ర స్థాయి పోటీలలో ఎక్కువమంది కొత్తపల్లి పాఠశాల నుండి సెలెక్ట్ కావడం చాలా ఆనందంగా ఉందని క్రీడాకారులకు మరియు కోచ్ భాను కి ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది.

నార్లపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే

డిసెంబర్29బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలం

(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)

ఈరోజు నార్లపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ స్వగృహ నిర్మాణం కోసం ఇంటింటి సర్వేలో అర్హులైన గ్రామ ప్రజలకు అందించాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని ప్రతి వార్డులో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు మల్లేష్,క్రాంతి కుమార్, అనిల్, సాయిలు, సతీష్ , సారయ్య, దైనంపల్లి మల్లేష్ , నమిళ్ల సమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి మౌనిక మరియు గ్రామ కారోబార్ జగన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

తక్షణమే ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలి

-మాదిగ ఐక్య సంక్షేమ సంఘం(మాస్)జిల్లా అధ్యక్షులు ఇమ్మడి కిరణ్...

హుజూరాబాద్, డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి):

ఏబిసిడి వర్గీకరణ ద్వారానే మాదిగల కు సామాజిక న్యాయం జరుగుతుందని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం (మాస్)జిల్లా అధ్యక్షులు ఇమ్మడి కిరణ్ అన్నారు.ఆదివారం హుజరాబాద్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద ఏకైక కులంగా ఉన్నప్పటికీ వర్గీకరణ జరగకపోవడం వల్ల ఈ జాతికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో నిలువ నీడ లేక ఉండేందుకు ఇల్లు లేక గుంట భూమిలేని నిరుపేద కుటుంబాలు ఎక్కడ చూసినా మాదిగ సామాజిక వర్గానికి చెందినవారే ఉండడం అత్యంత బాధాకరం అని భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రయాణిస్తూ మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాజీలేని పోరాటాలు చేస్తుందని, ఏ బీ సీ డీ వర్గీకరణ జరిగేంతవరకు తమ పోరాటం ఆపేది లేదని గ్రామస్థాయి నుండి వర్గీకరణ పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు.కులాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగానికి విరుద్ధంగా కొంతమంది ముఠాగా ఏర్పడి దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సైతం లెక్కచేయకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని ఏబిసిడి వర్గీకరణకు అడ్డుపడితే ఉప కులాల అందర్నీ ఐక్యం చేసి పార్టీలకు సంఘాలకు అతీతంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు రొంటాల బుచ్చయ్య , రొంటాల కుమార్ (ఆర్ కే పి) ,కట్కూరి అరవింద్ ,కొమ్ముల విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

-జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు...

-నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్...

రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 31రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పోలీసుల సూచనలు నిబంధనలు.డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

చిరు వ్యాపారులకు 50 గొడుగులు పంపిణీ చేసిన కల్వకుర్తి చైర్మన్ ఎడ్మ సత్యం

డిసెంబర్ 29 మన వార్త ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ మరియు మిర్చి మార్కెట్ లో ఈరోజు అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో50 గొడుగుల పంపిణీ కార్యక్రమం దీనికి ముఖ్య కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ 50 గొడుగులను ఇవ్వడం జరిగిందని కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులకు అలాగే పాత నగర పంచాయతీ దగ్గర మిర్చి మార్కెట్ లో మిర్చి అమ్ముకునే వారికి గొడుగులను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం.గుబ్బ వెంకటేష్. మాధవరెడ్డి. వెంకటయ్య. చిరు వ్యాపారులు. అభయ పౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రిటైర్డ్ టీచర్ ఓదేలుకు ఘన సన్మానం

హసన్‌పర్తి ఉద్యోగులు మరియు
ఇతరులు పరపతి సహకార సంఘం లి.
సర్వసభ్య సమావేశము
12-2024

హసన్ పర్తి డిసెంబర్29(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి విశేషమైన సేవలందించి పదవి విరమణ పొందిన వేల్పుల ఓదేలును హసన్ పర్తి మండల కేంద్రంలో ఉద్యోగులు ఇతరుల సహకార పరపతి సంఘ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని సహకార సంఘ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ మేరకు పరపతి సంఘ మాజీ అధ్యక్షులు శీలం యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్ అండ్ బి లో పనిచేసి పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్ స్వామిని సన్మానించనైనది ఈ సందర్భంగా సహకార పరపతి సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన తంగళ్ళపల్లి కుమారస్వామి మాట్లాడుతూ ఉద్యోగులు తమ సర్వీసులో చేసిన సేవలు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని అన్నారు. తమ కాలపరిమితిలో విశేషమైన సేవలందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులను అభినందించారు. పదవీ విరమణ పొందిన తమ సంఘ సభ్యులు భవిష్యత్తులో కూడా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గుడూరు లక్ష్మినారాయణ, గౌరవ అధ్యక్షులు కాజిపేట వెంకట్రాం నరసయ్య, పి. సదానందం, కోశాధికారి పాపిశెట్టి వెంకటేశం, సభ్యులు వై విజయ, పి సారంగం, జి కనకస్వామి, ఖాజా నయీ మొద్దీన్, శీలం సారయ్య తో పాటు తదతరులు పాల్గొన్నారు.

దేవన్న పేట లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా సందెల జగన్...

-ప్రధాన కార్యదర్శిగా నందిపాక సంపత్...

-చలో హైదరాబాద్ 2025 ఫిబ్రవరి 03 న...

హసన్ పర్తి డిసెంబర్ 29(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని 65వ డివిజన్ దేవన్నపేట లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) గ్రామ కమిటీని (ఎంజెఎఫ్) మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షుడు సందెల రాజు మాదిగ. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ. మరియు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ. ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు సందెల యాదగిరి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నందిపాక అరవింద్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట రవి, రాజారపు బిక్షపతి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3/2025 వ రోజున వేల గొంతులు లక్ష డప్పుల సభకు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 1994 జులై 7 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో స్థాపించబడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఎస్సీ లలో ఉన్న 59 కులాలకు వారి, వారి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని పోరాటం మొదలు పెట్టడం జరిగింది. అనతి కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1999 సంవత్సరంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీ తీర్మానంతో అమలులోకి వచ్చింది 2004 వరకు సాధించుకోవడం జరిగింది. వర్గీకరణ అమలుకు వచ్చిన రోజులలో ఎస్సీ లో ఉన్నటువంటి 58 కులాలకు 20 వేల ఉద్యోగాలు రావడం జరిగింది. దీనిని గ్రహించిన మాలలు 2024లో అసెంబ్లీ తీర్మానంతో అమలులోకి వచ్చిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చెల్లదని హైకోర్టులో కొట్టివేయడం జరిగింది. అంటే పార్లమెంటులో బిల్లు పాస్ అయితేనే లేదా సుప్రీంకోర్టు ద్వారా చట్టం అయితేనే వర్గీకరణ అమలు చేయబడుతుందని హైకోర్టు నిర్ధారణ చేయడం జరిగింది అందులో భాగంగానే ఈ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తో పాటు అనేకమైన సామాజిక ఉద్యమాలు చేసి సబ్బండ కులాలకు ఈరోజు వరకు ఆరోగ్యశ్రీ, వికలాంగుల కోసం, వితంతువుల కోసం, ఒంటరి మహిళల కోసం, పింఛన్ సాధించడం జరిగింది. ఆ సభకు కవులు, కళాకారులు, విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప చెల్లుమనే విధంగా బుద్ధి చెప్పాలని వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా హసన్పర్తి మండలం దేవన్నపేట లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. దీనిలో అధ్యక్షులు సందెల జగన్, ఉపాధ్యక్షులు సందెల చరణ్, ప్రధాన కార్యదర్శి నందిపాక సంపత్, సహాయ కార్యదర్శి సింగారపు రాజేష్, కోశాధికారి కందుకూరి ప్రవీణ్, ప్రచార కార్యదర్శి సందెల ప్రవీణ్, మరియు కార్యవర్గ సభ్యులు సందెల పౌలు, సందెల శ్రీనివాస్, మేకల సారంగపాణి, సింగారపు మహేష్, సందేల కృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సందెల రవీందర్ (చిన్న) నందిపాక మొగిలి, రవీందర్, రమేష్, భాస్కర్, రాజు, సందెల కొర్నిల్, జన్ను పరంజ్యోతి, సందెల మార్తా, కోమల, సరోజన తదితరులు పాల్గొన్నారు.